# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 20 ఫిబ్రవరి, 2019.

## రైతు కోటేశ్వరరావు మృతిపై న్యాయ విచారణ జరిపించాలి.

గుంటూరు జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు పిట్ల కోటేశ్వరరావు (కోటయ్య) మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కొండవీడు ఉత్సవాలకు కోటయ్య వ్యవసాయ భూమిలో కనకాంబరాల తోటను, బొప్పాయి మొక్కలను పోలీసులు ముఖ్యమంత్రి హెలీపాడ్ పేరుతో ధ్వంసం చేసినందున పోలీసులను నిలదీశాడు. దానిపై ఆగ్రహించిన పోలీసులు రైతు కోటయ్యపై దాడి చేశారు. వారి దాడిలోనే కోటయ్య చనిపోయాడని కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు చెబుతున్నారు. అలాగే ఘటనకు ముందు రోజుకూడా పోలీసులు తమతో దౌర్జన్యంగా వ్యవహరించారని మృతుని భార్య చెబుతున్నది. కానీ కుటుంబ సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసు అధికారులు చెప్పడం, ఘటనకు సాక్షిగా ఉన్న వ్యవసాయ కూలీ పున్నారావును పోలీసులు నిర్బంధించడం అనుమానాస్పదంగా ఉన్నది. ఈ నేపథ్యంలో కోటయ్య మృతి వివాదాస్పదంగా మారింది. రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశం పాటుపడుతున్నామంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై పెదవి విప్పకపోవడం సరి కాదు. విచారణ పూర్తి పారదర్శకతతో జరిపి వాస్తవాలు వెలికితీయాలి. కోటయ్య కుటుంబానికి, సాక్షిగా భావిస్తున్న పున్నారావు, అతని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వమే రక్షణ కల్పించి విచారణ జరిపించాలి. రైతుల్లో అనుమానాలను నివృత్తి చేయడం ద్వారా ప్రభుత్వ నిజాయితీని రుజువు చేసుకోవాలి.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి